వ. కనుంగొని తద్విచిత్రంబున కద్భుతనూనసుండై పర
మాహ్లాదంబునొంది యచ్చట నిశ్చలధ్యాననిష్ఠాగరి
ష్ఠుండై నిమీలితలోచనాంబుజుండై తపంబొనర్చు
మునీశ్వరుంగాంచియారాజచంద్రుండాత్మగతంబున: 18

మ. హరియోయీఘనుడైనఁ జక్రదరచిహ్నల్ గాన్తుం బెద్దిశం
కరుఁడేయీమునియైన హాలధృతరేఖాచంద్రమం బెద్దియా
సరసీజాసనుఁడే యితండయిన భాషాదేవి గన్పింప దే
విరవందన్ మువురేకమై నిలిచినట్లే పారెడిం జూడఁగన్. 18

వ. అని వితర్కించుచు నాసమయంబున. 19

ఉ. భీతి మదిం బెనంగొనఁగ బెగ్గిలుచుం గడుసంశయంబుతో
సీతనిఁ బల్కరించుటకు నేదియుపాయము సన్మునీంద్రులుం
ప్రీతిమెయిం గృపామతిని బిల్చినఁ బల్కుట యుత్తమంబుగా
కీతఁడె నేనె మున్నుగన హీనతఁ బిల్చిన నూరకుందురే. 20

వ. అని తనమనంబున నొకయుపాయంబూహించి. 21

గీ. ప్రస్తరద్వయ మప్పు డుపాయ మెఱుఁగ
నట్టులన తెచ్చి జంటగా నమరఁబెట్టి
వానిపై నొకకుంభంబు పూని నిలిపి
యున్న మొనరింపఁ బోయిన నదియుఁ బొల్లె. 22

ఉ. క్రమ్మఁ దత్సమీపమునఁ గన్పడు బావికిఁ బోయి కుండతో
నమ్మెయి నీళ్ళు దెచ్చి జ్వాలనంబును మంటయొనర్చి రెండుతా

యనుడు మునిచంద్ర నృపకుల
మునఁ బుట్టినవారు పలికిబొంకుదురె ధరన్. 44

శా. సత్యాచారవిహారిమైన సుజనరత్నాదికుఁ బెంపొందునా
సత్యాకార విరాజితుం డగుహరిశ్చంద్రుండు గాధేయుచే
నిత్యంబున్ శ్రమఁజెందియుంగడపటన్నిర్నిద్రకారుణ్యము
న్సత్యాలాపము గాంచి యాఘనుఁడు రాజ్యం బీయఁ
డే క్రమ్మఱన్. 45

వ. అని నిశ్చయంబుగాఁ బలికి తనకార్యసిద్ధి యగుట
కత్యంతసంతోషాక్రాంతస్వాంతుండై త... ంబ. 46

మ. ధరణీశోత్తముఁడప్పుడా నివరుపాదాబ్జంబులన్ వ్రాలిభా
సురపుణ్యాత్మక పోయివచ్చెద నటంచుం జెప్పి సెల్వొందిన
త్వరతన్ఖ్యాతిధరాగ్రమున్దిగిప్రమోదంబొప్పనిత్యప్రయా
ణరతిన్స్వాత్మపురోపకంఠవనమానంకంబు గాఁ జేరెఁదాన్

వ. ఇట్లు చేరి యచ్చట స్నానసంధ్యాది నిత్యకృత్యంబులు
దీర్చి శీతలతరుచ్ఛాయ నధివసించి సుఖోపవిష్టుండై
యుండినంత నేతద్వృత్తాంతం బంతయు విని పురం
బున బంధుమిత్రామాత్యజనంబు లానందజలధి నోల
లాడి యరంతరంబ యుండఁ దమలోన.

గీ. రాజు పుత్త్రార్థియై మునిరాజుచేత
వరముఁ గొనివచ్చి యుద్యానవనముఁ జేరి

వ్యవహారమాడెడువారుఁ దస్కరులును
నొకపాలు కర్షకు లొక్కపాలు
మొదలిపాళులు మూఁడు బిడపటిపాలిన
యనవరతంబును నపహరించు
నపహరించియు నంతంత కవి నశించు
నపహృతం బయ్యు నది వృద్ధి నందుచుండుఁ
గానఁ దగురాజు గలిగిన గాసనంపు
జీవనముఁ బోల దొండొక జీవనంబు. 25

క. అని తలఁచి కడలి కతిపయ
దినముల ననుజపురి చేరి తెగువున డస్సిం
దనువు మును బీదయై నలఁ
గినమానసముకంటె మిగులఁ గృశమై యుండన్. 26

మ. అనుజాగారముఁ జేరవచ్చిన సతండల్లంతఁ దానగ్రజుం
గనిసన్నద్దేహము వాఁడియుం గమన రేఖామాత్రశోధించిక
న్గొని కన్నీరునఁ బాదముల్గడుగ సమ్మోదమ్ముతో నెత్తి దీ
వనడగ్గుత్తికడించనాతఁ డది మొన్వాతుంబుతోఁ దమ్మునిన్.

వ. తదనంతరంబున.

క. విపులుం డగ్రజునకుఁ దగు
నుపచారంబులు ప్రమోద మత్యుత్కటముగని
కృష్ణభక్తిఁ జలిపి యాతఁడు
విపన్నుఁ డగు టతనిచేత విని దుఃఖితుఁ డై 29

వ. అనుచుండ నందులో ముఖ్యులగువారు: 41

సీ. వ్రత్తి మొకనికడుపు వ్రయ్యంగ నందులోఁ
బసిఁడి లేకయున్నఁ బసుని బ్రదికి
యరుగనిత్త ముండిన ట్లైన నితరుని
వ్రత్తి మిదియె కార్యవృత్త మనుచు. 42

వ. నిశ్చయించి తమాయిసుపురిలోపల నొకని వధియింప
నద్యుక్తులగుసమయంబునం జోరుం డాత్మగతంబున.

క. ఏ నేమితలఁచి వచ్చినఁ
దా నేమితలంచె నిచట దైవం బవురా
తానొకటి తలఁపగ విధి
తానొకటి తలఁచు ననుట తథ్యం బయ్యెన్. 44

క. పావనుఁడు బ్రాహ్మణుం డని
భావింపక కారణముగఁ బాపాత్ముఁడ నై
యీపుఁ జంపఁ దలఁచితి
నావిధి యింట్లుడ నట్లు నాకే లబ్బెన్. 45

ఉ. ఒప్పమి సేయఁ జేసిఁ దగునుత్తమవంశజుఁ జేసి నేరికిం
దప్పొనరింపఁ జేసి నతిథార్తిహరుం జేసి మహాత్ము లైనవా
రప్పురుషావతంసమున కాజ్ఞ యొనర్గించఁ జూచినం
దప్పని చేటు వానలకు దైవమునన్నులుపుట్టుఁ జీఁకులే.

సీ. ఇతనికడుపువ్రచ్చి యించుకిష్టరత్నంబు
గాంచితేనిఁ దనదుకడుపు వ్రత్తు

